డుంబ్రిగుడ పిహెచ్‌సికి జాతీయస్థాయి గుర్తింపు

ప్రజాశక్తి -డుంబ్రిగుడ: జాతీయ నాణ్యత అంచనా ప్రమాణాలు పాటించి వైద్య సేవలు అందించడంలో స్థానిక డుంబ్రిగుడ పిహెచ్‌సికి జాతీయ స్థాయిలో 94.5 శాతం రేటింగ్‌తో గుర్తింపు వచ్చిందని పిహెచ్‌సి వైద్యాధికారి పి రాంబాబు తెలిపారు. ఇటీవల స్థానిక పిహెచ్‌సిని ఎన్‌క్యూఏఎస్ వైద్య బృందం సందర్శించి ఇక్కడ రోగులకు అందిస్తున్న వైద్య సేవలతోపాటు సిబ్బంది విధి నిర్వహణ పరిస్థితి, పిహెచ్‌సి పరిసరాల పరిశుభ్రతపై తనిఖీ చేశారన్నారు. ఆయా అంశాల్లో జాతీయస్థాయిలో గుర్తింపు రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

డుంబ్రిగుడ పిహెచ్‌సి

సిపిఎం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సురేంద్ర పిలుపు

పాడేరులో ప్రచారం చేస్తున్న సిపిఎం నేతలు సురేంద్ర, తదితరులు

ప్రజాశక్తి- పాడేరు: వచ్చేనెల 4,5,తేదీలలో పాడేరులో నిర్వహించే సిపిఎం జిల్లా మొదటి మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సురేంద్ర పిలుపునిచ్చారు, శుక్రవారం పాడేరు పట్టణంలో అన్ని వర్గాల ప్రజలను కలిసి మహాసభలు జయప్రదం చేయాలని అభ్యర్థించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుకబడిన అల్లూరి జిల్లా, గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు, ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలతో ఏజెన్సీ ప్రాంతాలు ఆశించిన స్థాయిలో పురోభివృద్ధి చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1/70వంటి గిరిజన చట్టాలు యథేచ్ఛగా ఉల్లంఘనలు జరుగుతున్నాయని, మన్యంలో వందశాతం ఉద్యోగాలను కల్పించే జిఒ3ను రద్దుచేసినా, ఆయా ప్రయోజనాల పునరుద్ధరణకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని, తద్వారా గిరిజన చట్టాలు గిరిజనేతరులకు చుట్టాలుగా మార్చే చర్యలు చేపడుతున్నారని మండిపడ్డారు గిరిజన ప్రాంతంలో అంతర పంటగా ఉన్న కాఫీ సాగును ప్రోత్సహిస్తున్నామని చెబుతూనే, గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం ఐటిడిఏ విఫలమైందని ఆరోపించారు, అరుకు, పాడేరు, చింతపల్లి వంటి ప్రధానమైన కేంద్రాలలో గిరిజనులు పండిస్తున్న కాఫీ, మిరియాలు, మొక్కజొన్న, పసుపు లాంటి పంటలకు అనుబంధంగా చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి గిరిజన నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో అన్ని గ్రామాలకు విద్య, వైద్యంతో పాటు, రోడ్లు, కరెంటు, మంచినీరు, అంగన్వాడి కేంద్రాలు, సాగునీటి చెక్‌డ్యాంలు వంటి సౌకర్యాలను కల్పించి, గిరిజనాభివృద్ధికి ఊతమివ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన ఉత్పత్తులకు క్రయవిక్రయ కేంద్రాలుగా ఉన్న ఏజెన్సీ సంతల్లో జరుగుతున్న మోసాల నుంచి గిరిజనులకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నేపథ్యంలో గిరిజన సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకునేందుకు వీలుగా డిసెంబర్ 4 5 జరగనున్న సిపిఎం ప్రథమ మహాసభకు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వచ్చేనెల 4 తేదీన పాడేరు పట్టణంలో 11 గంటలకు జరిగే బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వి. శ్రీనివాసరావు హాజరవుతున్నారని తెలిపారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్, మండల కార్యదర్శి సుందరరావు, లక్కు, చిట్టిబాబు ఉన్నారు.

ప్రియాంక మృతికి నిర్లక్ష్యమే కారణం

- ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన బాధిత కుటుంబీకుల ఆందోళన
- బాధ్యులపై చర్యలు చేపట్టాలి : విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి- అరకులోయ రూరల్: ప్రిన్సిపల్, వార్డెన్ నిర్లక్ష్యం కారణంగానే యండపల్లి వలస గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థిని జన్ని ప్రియాంక అనారోగ్యంతో మృతి చెందిందని బాధిత కుటుంబసభ్యులతోపాటు ఆదివాసీ గిరిజన సంఘం నేతలు ఆరోపించారు. శుక్రవారంఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో పాఠశాల గేటు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి జి బుజ్జిబాబు మాట్లాడుతూ అనారోగ్యంతో విద్యార్థిని మరణించడానికి పాఠశాల ప్రిన్సిపల్ ,వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విద్యార్థిని మతి చెందిందని ఆరోపించారు. విద్యార్థిని అనారోగ్యం బాధపడుతుంటే కనీస ఆసుపత్రికి కూడా తీసుకెళ్లలేదన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు బాధిత కుటంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. .కార్యక్రమంలో పద్మాపురం పంచాయితీ ఉప సర్పంచ్ జె భగత్‌రామ్, నాయకులు టి జోషి,దశరద్,మధు, తల్లిదండ్రులు జన్ని మోహన్, కమల పాల్గొన్నారు.

గురుకులం గేటు వద్ద ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబీకుల ఆందోళన

రూ.పది లక్షల పరిహారమివ్వాలి : గంగరాజు

అనారోగ్యంతో విద్యార్థినిజన్ని ప్రియాంక మృతి చెందిన మండలంలోని యండపల్లివలస గిరిజన సంక్షేమ గురుకులం బాలికల పాఠశాలను శుక్రవారం ఎపిఎస్ ఆర్‌టిసి రీజినల్ చైర్మన్ సివేరి దొన్నుదొర, అనంతగిరి జెడ్‌పిటిసి దీసరి గంగరాజు సందర్శించారు. పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న ప్రియాంక తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు.విద్యార్థిని మృతిపై .ప్రిన్సిపాల్ వెంకట నాయుడును అడిగి తెలుసుకున్నారు. బాధిత విద్యార్థిని కటుంబాన్ని ప్రభుత్వపరంగాఆ దుకునేందుకు తనవంతు కృషి చేస్తానని దొన్నుదొర అన్నారు.. అనంతగిరి జెడ్‌పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు లేక అనారోగ్యంతో విద్యార్థులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ. 10

ప్రిన్సిపల్‌తో మాట్లాడుతున్న గంగరాజు, దొన్నుదొర

లక్షల పరిహారం కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కిండంగిరామారావు,పద్మపురం వైస్ సర్పంచ్ (సిపిఎం) జన్ని భగత్ రామ్, ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు గత్తుం బుజ్జి బాబు, డి. ధశరథ్, టిడిపి అరకు మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, గిరిజన ఉద్యోగుల సంఘం డిఎల్‌ఒ అధ్యక్షుడు సమర్డి మాణిక్యం, కూడ.సుబ్రహ్మణ్యం, అరకు వైసిపి మాజీ అధ్యక్షుడు కొర్ర గాసి, పి సుంక్ర ,కెనొబో, ఎల్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

ముంచింగిపుట్టు: గిరిజన గురుకులాల్లో సమస్యల పరిష్కారం, సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్య వల్లే విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, దీనికి ప్రభుత్వం అధికారులు బాధ్యత వహించాలని ముంచింగిపట్టు మండల ఆదివాసీ గిరిజన సంఘం సీనియర్ నాయకులు సొలగం గాసిరందొర డిమాండ్ చేశారు. అరకు వ్యాలీ మండలం ఎండపల్లివలస గిరిజన గురుకులంలో అనారోగ్యంతో ఆరవ తరగతి ఆరవ తరగతి విద్యార్థిని జనం ప్రియాంక (11) అనారోగ్యంతో మృతి చెందడాన్ని ఖండించారు. .కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకుడు వంతల లైకోన్ పాల్గొన్నారు.

అభాగ్యులపై దాడులను అంబేద్కర్ ప్రశ్నిస్తున్న సన్నివేశం

ఆకట్టుకున్న 'సంఘం శరణం గచ్ఛామి'

ప్రజాశక్తి-సీలేరు : జీకే వీధి మండలం సీలేరు ఏపీ జెన్కో కళ్యాణమండపంలో హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే సిఐటియు నాయకుల ఆధ్వర్యాన శుక్రవారం ప్రదర్శించిన 'సంఘం శరణం గచ్ఛామి' నాటిక విశేషంగా ఆకట్టుకుంది. నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు, లక్ష్యాలు గురించి ప్రజల్లో ప్రచారం చేయడానికి ఈ నాటికను ప్రదర్శించారు. నాటిక ప్రారంభానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి ఏపీ జెన్కో ఈఈ రాజేంద్రప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాటిక ప్రాజెక్టు డైరెక్టర్ జగ్గరాజు, టీం లీడర్ ప్రశాంత్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2016 ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 125వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అంబేద్కర్ జీవితాన్ని, పోరాటాన్ని నేటి తరానికి పరిచయం చేసే సంకల్పంతో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ సంఘం శరణం గచ్ఛామి అనే నాటికను రూ.50 లక్షల వ్యయంతో రూపొందించడం జరిగిందని చెప్పారు. కరోనా రెండు సంవత్సరాలు మినహాయిస్తే ఢిల్లీ, మహారాష్ట్ర, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు, హిందీ భాషల్లో ఇప్పటి వరకు 73 ప్రదర్శనలు నిర్వహించినట్లు చెప్పారు. అన్ని ప్రాంతాల్లోనూ దీనిని ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారని వెల్లడించారు. చింతపల్లి, అరకు, నర్సీపట్నం తదితర ప్రాంతాల్లో ఈ నాటికను ప్రదర్శిస్తామన్నారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చింత రాంబాబు, మోతుగూడెం సిఐటియు కోశాధికారి బివి.రమణ, సీలేరు సిఐటియు గౌరవ అధ్యక్షులు ఎస్‌కె.సుభాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో ఏఈ (మెకానికల్) నాగబాబు, పంపు స్టోరేజ్ ప్రాజెక్టు ఏఈ సిహెచ్.సురేష్, 1104 రీజనల్ సెక్రటరీ వై.సత్తిబాబు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు విజయ్, సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు బి.లక్ష్మణ్, కార్యదర్శి విష్ణు కుమార్, సిఐటియు కన్వీనర్ యం.రమణ, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఒ దేవమణి

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి -డుంబ్రిగుడ: అర్హులైన ప్రతి ఒక్క పీవిటిజిలకూ ప్రధానమంత్రి జన్‌మన్ పథకంలో పక్కా ఇళ్లు మంజూరు చేయాలని డుంబ్రిగుడ హౌసింగ్ ఎఇ నాగేశ్వరరావుకు శుక్రవారం స్థానిక సిపిఎం మండల నాయకులు పాంగి సురేష్ కుమార్, పాంగి సత్యనారాయణ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పక్కా గృహాలు మంజూరు కానీ చాలా మంది పీవిటిజి లబ్ధిదారులు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. మొదటి విడత ప్రధానమంత్రి జన్‌మన్ పథకంలో కొర్రాయి పంచాయతీ, కొత్తవలస గ్రామంలో కొంతమందికి ఇళ్లు మంజూరు కాలేదనానరు. పివిటిజిలకు గృహనిర్మాణ ఆర్థికసాయం రూ. 5 లక్షలు ఇవ్వాలని కోరారు.

ఎఇకి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నేతలు

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే శిక్షలు తప్పవు

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : సమాజంలో బాల్యవివాహాలు చేసే, సహకరించే తల్లిదండ్రులతో పాటు పురోహితులు, భజంత్రీలువారు, వంటవారికి శిక్షలు తప్పవని పలువురు అధికారులు స్పష్టం చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ దేవామణి అధ్యక్షతన శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న స్థానిక సీఐ ఎన్.సన్యాసినాయుడు, తహశీల్దార్ ఏ.సత్యనారాయణ, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, ఎంఈఓ 2 సూరారెడ్డి తదితరులు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనారోగ్యం కలగడమే కాకుండా పుట్టే బిడ్డలు రక్తహీనతతో పుడతారని తెలిపారు. ప్రతి మండల సమాఖ్య సమావేశంలో బాల్యవివాహాలు నిరోధంపై ప్రత్యేక అజెండా అంశంగా పెట్టి చర్చించాలని సూచించారు. బాల్య వివాహాలు వల్ల ఏర్పడే సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ వర్కర్లు, పలు పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడుదాం

ప్రజాశక్తి-ఎటపాక : ప్లాస్టిక్ నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడుదామని ఎటపాక మండలం నెల్లిపాక ఫారెస్ట్ రేంజ్ అధికారి పివివి.మూర్తి అన్నారు. పురుషోత్తపట్నం పంచాయతీ పరిసర సెయింట్ ఆన్స్ స్కూల్ శివారు ప్రాంతాల్లో శుక్రవారం శ్రమదానం చేసి చెత్త చెదారాన్ని ప్లాస్టిక్ కవర్లును, రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ప్లాస్టిక్ వల్లన కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ .ప్లాస్టిక్ వల్లన వాయు కాలుష్యం పెరుగుతుందని, తద్వారా అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్వో అశ్వని కుమార్, ఎఫ్‌బిఓలు మూర్తి, శ్రీకాంత్, దుర్గా, హెల్పర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి ఒక చోట వేసిన అటవీ శాఖ అధికారులు, సిబ్బంది

బాలికల సంరక్షణకు పటిష్ట చర్యలు

స్త్రీ,శిశు సంక్షేమశాఖ సంచాలకులు వేణుగోపాల్‌రెడ్డి

డుంబ్రిగుడలో సామూహిక సీమంతాల్లో డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-పాడేరు : బాలికల సంరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని స్త్రీశిశు సంక్షేమ శాఖ సంచాలకులు ఎం వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం పాడేరు పర్యటనలో భాగంగా స్థానిక బాల సదనాన్ని సందర్శించారు. జిల్లా బాల సంరక్షణా కేంద్రం, శిశుగృహ, వన్ స్టాప్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ సిబ్బందికి లీగల్ కౌన్సిలింగ్, మెడికల్ సపోర్టు, బాలికా సంరక్షణపై శిక్షణ అందిస్తామన్నారు. బాలల డార్మెంటరీని పరిశీలించారు. శిశు గృహ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తే, నిధులు మంజూరు చేస్తామన్నారు. బాల సదనంలో విద్యా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికలకు దుస్తులు పంపిణీ చేసారు. ఆదివాసీ మహిళా హక్కులు పరిరక్షణ సమితి రాజమండ్రి కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ నుంచి సేకరించిన రూ.లక్షను పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసి హుకుంపేట మండలం దొంతురాయి గ్రామానికి చెందిన కాకరి మోక్షతకు సంబంధిత పత్రాలను మోక్షితకు అందజేసారు. అనంతరం కిచెన్ గార్డెన్‌లో మొక్కలు నాటారు.

కార్యక్రమంలో ఐటిడిఎ పిఒ వి.అభిషేక్, ఐసిడిఎస్ ఆర్‌జెడి చిన్మయిదేవి, పీడీ సూర్యలక్ష్మి, సిడిపిఒ ఝాన్సీలక్ష్మి, బాలసదనం సూపరింటెండెంట్ ఊర్మిళ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షురాలు రాధ, కమిటీ సభ్యులు, ఆదివాసీ మహిళా హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎస్.గంగరాజు, కమిటీ సభ్యులు బాల సదనం సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో రూ.100కోట్లతో మౌలిక సౌకర్యాలు

డుంబ్రిగుడ: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.100కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పరిడి అంగన్వాడీ కేంద్రాన్ని ఐటిడిఎ పిఒ అభిషేక్‌తో కలిసి సందర్శించారు. గర్భిణుల సామూహిక సీమంతాల్లో పాల్గొని ఆశీర్వదించారు. అల్లూరి జిల్లాలో అంగన్వాడీ భవనాలు, విద్యుత్తు, తాగునీటి సౌకర్యార్థం రూ.2.30కోట్లు కేటాయించామన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు రూ.1.40కోట్లు కేటాయించామన్నారు. కార్యక్రమంలో సిడిపిఒ నీలిమ పాల్గొన్నారు.

బాల్య వివాహాల రహితం కావాలి

హుకుంపేట: బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలి స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. స్థానిక కస్తూర్బా పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడుతూ, ఉన్నత విద్యను అభ్యసించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తేవాలన్నారు. బాల్య వివాహ రహితంగా తీర్చిదిద్దాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల హెచ్‌ఒ జయ ప్రభ, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో రోడ్డు పరిశీలన

ప్రజాశక్తి -ముంచింగిపుట్టు : మండలంలోని జర్రెల గ్రామపంచాయతీ చీడిపుట్టు, మంగళ పుట్టు, కొత్తూరు గ్రామాలకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ పలు సమస్యలతో రోడ్డు నిర్మాణ పనులకు జరగలేదని స్థానికులు జిల్లా కలెక్టర్‌కు పిజిఆర్‌ఎస్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై స్పందన వచ్చింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఒ శ్రీ సాయి హర్ష, పంచాయతీ రాజ్ శాఖ ఎఇ మురళీకృష్ణ శుక్రవారం మంగళ పుట్టు గ్రామ సమీపంలోని రోడ్డు నిర్మాణానికి అడ్డంకి కలిగిన ప్రాంతంలో వెళ్లి పరిశీలించారు. ఆదివాసి గిరిజనులతో సమస్యలను సమగ్ర విచారణ చేపట్టారు. ఎంపిడిఒ శ్రీ సాయి హర్ష వివరణ కోరగా రెండు గ్రామాల ప్రజలలో భూ సమస్యల వివాదంతో రోడ్డు నిర్మాణ పనులకు అడ్డంకి ఉందని తెలిపారు. తహసిల్దార్ కు, ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు మేర సమస్యలను పరిష్కరించే దిశ నిర్దేశం చేపడుతామని ప్రజలను సూచించారు. కలెక్టర్‌కు నివేదిస్తామని వెల్లడించారు.

విద్య, ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం

పిడిఎఫ్ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయగౌరి పలు పాఠశాలల్లో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి -డుంబ్రిగుడ

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పిడిఎఫ్ తరపున పోటీలో ఉన్న కోరెడ్ల విజయగౌరి శుక్రవారం మండలంలోని కించుమండ, డుంబ్రిగుడ, కిల్లోగూడ, అరకు ఉన్నత పాఠశాలలనుసందర్శించి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పిడిఎఫ్ విశేషకృషి చేస్తోందని, దాని తరపున ఎమ్మెల్సీగా పోటీ చేయడం గర్వంగా భావిస్తున్నానన్నారు. ఇప్పటి వరకు యుటిఎఫ్ నేతగా ఉపాధ్యాయ సమస్యలపై పోరాడిన విశేష అనుభవం తనకు ఉందని, తనను గెలిపిస్తే శాసనమండలిలో ఉపాధ్యాయ, విద్యాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు జిఒ117 రద్దుచేస్తామని హామీనిచ్చిన కూటమి నేతలు, అధికారంలోకి వచ్చిన తర్వాత మాటమార్చి దానికి . ప్రత్యామ్నాయం తెస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. పాఠశాలలపునరుజ్జీవానికి జిఒ117 రద్దు చేయడం తప్ప వేరే మార్గం లేదని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలలో నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, ఏ గ్రేడ్ పాఠశాలలో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ లేక ఉపాధ్యాయులే ఆయా పనులు చేయాల్సి వస్తోందన్నారు. గిరిజన ప్రత్యేక డిఎస్‌సి ప్రకటన, జిఒ 3 రద్దు వంటి సమస్యలను ప్రభుత్వం జటిలం చేస్తోందన్నారు. అవుట్‌సోర్సింగ్ కస్తూర్బా పాఠశాలల ఉపాధ్యాయులకు కనీస వేతనాలు అమలు చేస్తామన్న ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయటం లేదని, దీనిపై బలంగా పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి మహేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్ కన్నయ్య,మండల అధ్యక్షుడు ఎస్ బాలకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న విజయగౌరి

బూసికొండ పాఠశాలకు నీటి కరువు

- మరమ్మతులకు గురైన బోరుబావి పంపు
- ఏడాదైనా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-సీలేరు

జీకే వీధి మండలం దుప్పిలివాడ పంచాయతీ బూసికొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సంవత్సరానికి పైగా మంచినీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. పాఠశాలలో ఒకటి నుంచి ఐదు వరకు తరగతి వరకు 43 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. స్కూల్ సమీపంలో ఉన్న బోరుబావి సబ్మెర్సిబుల్ పంపు మరమ్మతులకు గురికావడంతో మంచినీరు రావడం లేదు. దీంతో విద్యార్థులు తాగునీటికి, మధ్యాహ్న భోజన పథకం వంటకు నీటి సదుపాయం లేకుండాపోయింది. గత్యంతరం లేక గ్రామంలో ఉన్న పైపులైన్‌ను పాఠశాల లోపలకు ఏర్పాటు చేసి దాని ద్వారా వస్తున్న కొద్దిపాటి నీటిని మధ్యాహ్న భోజన పథకం వంటలకు, విద్యార్థులు తాగునీటికి వినియోగిస్తున్నారు. అయితే నీటి సదుపాయం లేకపోవడంతో పాఠశాలలో మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయి. అత్యవసర సమయంలో విద్యార్థులు సమీప అటవీ ప్రాంతానికి బహిర్భూమికి వెళ్ళవలసిన దుస్థితి నెలకొంది. అటువంటి సమయంలో క్రిమి కీటకాల వల్ల విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పంపుకు మరమ్మతులు చేసి నీటి సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు మంచి ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లిన నేటికీ పరిష్కరించలేదని స్థానికులు వాపోయారు. ఇప్పటికైనా ఆర్‌డబ్ల్యుఎస్, విద్యాశాఖ అధికారులు స్పందించి బూసికొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పంపు మరమ్మతులు చేసి మంచినీటి సౌకర్యం కల్పించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

నిరుపయోగంగా ఉన్న విద్యార్థుల మరుగుదొడ్లు

మరమ్మతులకు గురైన బోరుబావి ఇదే..

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు షష్టిపూర్తి శుభాకాంక్షలు
అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.
మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు
మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా? అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు, ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ
షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ : 9490099125	పూర్ణమార్కెట్ : 9490099676
మధురవాడ : 8008596645	జగదాంబ : 9490099434
గాజువాక : 9849392359	జివియంసి : 9490099483
అనకాపల్లి : 8008736188	ద్వారకానగర్ : 9490099672
చోడవరం : 9490099141	కంచరపాలెం : 9490099135
నర్సీపట్నం : 9440280411	మాదవధార : 9490099675
పాడేరు : 9490099142	

సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి -పాడేరు: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో స్వీకరించిన అర్జీల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐటిడిఎలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఒ పద్మలతతో కలిసి పిజిఆర్ఎస్‌లో వివిధ మండలాల నుండి వచ్చిన వారి నుంచి 86 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిర్యాదు పరిష్కారంలో నిర్లక్ష్యంగావీడి, జవాబుదారీగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

సిసి రోడ్డు నిర్మించాలని పెదబయలు మండలం ఉక్కుర్తి గ్రామం నుండి చిన ఉక్కుర్తి గ్రామానికి చెందిన పి.ఈశ్వరరావు వినతిపత్రం సమర్పించారు. అటవీ హక్కు పత్రాలు మంజూరుకు పాడేరు మండలం వణుగు పంచాయతీ ఈదులపాలెం గ్రామస్తులు వంతాల లావణ్య, వి.ప్రసాద్, పి.అప్పారావు తదితరులు దరఖాస్తు చేశారు. రోడ్డు నిర్మించాలని జి.మాడుగుల మండలం పెదలోచలి పంచాయతీ బొడ్డపుట్టు గ్రామానికి చెందిన పి.సింహాచలం పి.అప్పారావు, ఎం.బాబూరావు తదితరులు వినతిపత్రం సమర్పించారు. అరకు వ్యాలీ మండలం చొంపి పంచాయతీ జంక్షన్ నుండి వర్ర గ్రామం వరకు 22 కిలో మీటర్ల తారు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సర్పంచ్ ఉప సర్పంచ్ జన్ని కాంతమ్మ, వార్డు మెంబరు కె.గిర్ల విన్నవించారు.. అరకు వ్యాలీ మండలం సిరగాం పంచాయతి లంపపాడు, తెంగడవలస గ్రామాల పరిధిలో ఉన్న వాటర్ ఫాల్స్ ను అభివృద్ధి చేయాలని వార్డు మెంబరు కె.రామ నాయుడు, జె. చిరంజీవి కోరారు. ఫారెస్టు అనుమతులు లేక పనులు నిలిచిపోయిన జి. వీధి మండలం రింతాడ పంచాయతీ గుర్రాల గొంది గ్రామ రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ ఎం. సోమేష్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయతీ ఊటల గరువు గ్రామానికి ఉపాధి హామీ పథకంలో రోడ్డు మంజూరు చేసారని సంబంధిత కాంట్రాక్టరు పనులు చేపట్టడం లేదని గ్రామస్తుడు పాంగి శివ ఫిర్యాదు చేసారు.

కార్య క్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్. నంద్, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్‌కుమార్‌రావు, ఆర్‌అండ్‌బి ఇఇ బాల సుందరబాబు, డిపిఒ బి.లవరాజు, డిఐఇఒ పి.ఎస్.కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు కె.వేణుగోపాల్, జి.డేవిడ్, పాడేరు తాహశీల్దార్ వి. త్రినాధరావు నాయుడు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

- సిపిఎం విజ్ఞప్తి

ప్రజాశక్తి -ముంచింగిపుట్టు : అగ్ని ప్రమాదంలో పంట నష్టపోయిన బాధిత గిరిజన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి, లక్ష్మీపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్, నాయకులు ఎంఎం శ్రీను డిమాండ్ చేశారు. మండలంలోని మాకవరంలో 11మంది గిరిజన రైతులకు చెందిన వరి, సాములు, రాగుల కుప్పలు గురువారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన నేపథ్యంలో బాధిత రైతులను పరామర్శించారు. ప్రమాద జరిగిన తీరు, పంటనష్టాలపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద నష్టాలపై పరిశీలనకు వచ్చిన తహశీల్దార్ ఆర్‌ఎస్‌ఎల్ నరసమ్మ దృష్టికి సమస్యను తీసుకెళ్లి, బాధిత గిరిజన రైతులను ప్రభుత్వపరంగా నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరారు. ఏడాది పొడుగునా శ్రమించి, పెట్టుబడులు పెట్టి పండించిన పంట అగ్గికి ఆహుతవ్వడంతో బాధిత రైతులకు వచ్చే ఏడాది వరకు జీవనోపాధి లేకుండా పోయిందన్నారు. ఎకరా పంట నష్టానికి ప్రభుత్వపరంగా రూ.50వేలు పరిహారం ఇప్పించాలని కోరారు. దీనిపై తహశీల్దార్ నరసమ్మ స్పందిస్తూ, అగ్నిప్రమాదంలో పంట నష్టాలపై అంచనాలు చేయించి, ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని, బాధిత కుటుంబాలను ఆదుకుని, న్యాయం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఎం రవి, విఆర్ఓ లక్ష్మి సిపిఎం మండల కమిటీ సభ్యుడు ఎం ం శ్రీను, బాధిత గిరిజన రైతులు ఉన్నారు.

విద్యార్థిని మృతి బాధ్యులపై చర్యలు

ప్రజాశక్తి -ముంచింగిపుట్టు : ఎండపల్లివలస గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో అనారోగ్యంతో ఆరవ తరగతి విద్యార్థిని జన్ని ప్రియాంక మృతికి బాధ్యులైన ప్రిన్సిపల్,వార్డెన్ సస్పెండ్ చేసి వారికి కఠినమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వెంగ్ల జగన్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత నెల అరుకు రెసిడెన్షియల్ పాఠశాలలోనూ ఏపీ ప్రవీణ్ కుమార్ అనే విద్యార్థి వైస్ ప్రిన్సిపల్ దాడి ఘటనలో మరణించడాన్ని, గిరిజన గురుకులాల్లో మృత్యుఘోషపై ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు సంతోష్ కుమార్, గణపతి, పూర్ణ చందర్ పాల్గొన్నారు.

అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి- పాడేరు: వెనుకబడిన గిరిజన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అందరూ కలిసి పనిచేద్దామని జిల్లా కలెక్టర్ ఎఎస్. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా లాభాపేక్షలేని ఫోరంను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 62 స్వచ్ఛంద సంస్థలతో లాభాపేక్ష లేని ఫోరం ఏర్పాటు చేసామన్నారు. గిరిజనాభివృద్ధికి ఏజెన్సీ ప్రాంతంలో స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. సీనియర్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలతో కోర్ కమిటీ ఏర్పాటు చేసామన్నారు. అధికారులు మారినా జిల్లాలో ఏర్పాటు చేసిన ఫోరం కొన సాగుతుందన్నారు. వ్యవసాభివద్ధి, అటవీ సంరక్షణ, బాలలు, మహి సంరక్షణ, సామాజిక అభివద్ధికి స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నాయన్నారు. స్వచ్ఛంద సంస్థల అపారమైన అనుభవం, విజ్ఞానాన్ని గిరిజనాభివద్ధికి అందిస్తున్నారని చెప్పారు.

జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ అందరం సమన్వయంతో బాధ్యతగా జిల్లా అభివృద్ధికి కషి చేస్తామన్నారు. స్వచ్ఛంద సంస్థల సలహాలు సూచనలు తీసుకుంటామన్నారు.

సైన్సు ఫర్ బెటర్ సొసైటీ ప్రతినిధి జగదీష్ మాట్లాడుతూ సైన్సు ప్రాముఖ్యత, భౌగోళిక శాస్త్రాలపై పాఠశాలల విద్యార్ధులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ సంస్థ ప్రతినిధి నాగమణి మాట్లాడుతూ అటవీ హక్కులు, అడవులు పరిరక్షణ, ఆహార భద్రత, నీటి రంక్షణపై చేస్తున్నామన్నారు. సమావేశంలో నీతి ఆయోగ్ జిల్లా కో ఆర్డినేటర్ నారాయణ రెడ్డి, 62 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణే లక్ష్యం

జిల్లాలో బాల్య వివాహాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎఎస్. దినేష్ కుమార్ సూచించారు. శుక్రవారం కలక్టరేట్ మినీ సమావేశ మందిరంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధకంపై ప్రతి నెలా మొదటి శుక్రవారం గ్రామ స్థాయిలోను, రెండవ శుక్రవారం మండల స్థాయిలోనూ, మూడవ శుక్రవారం పిఒ, ఐటిడిఎ స్థాయిలోనూ, నాల్గవ శుక్రవారం జిల్లా స్థాయిలోను అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. చిన్నారులను దత్తత తీసుకొనే విధానం పై అవగాహన కల్పించారు గిరిజన ప్రాంతాల నుండి దిగువ చైల్డ్ కేర్ సంస్థలలో పిల్లలు అధిక శాతం చేరడంపై జిల్లా కలక్టరు స్పందిస్తూ దీనిపై విచారణ చేయాలని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసరుకు సూచించారు. డిఎల్ ఎస్ఎ సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరి ఎం. వెంకట శేషమ్మ మాట్లాడుతూ విద్యా హక్కు, ఫోక్ సో, బాల్య వివాహాలుపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పోస్టర్లు, కరపత్రాలను పాఠశాలల్లో, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో అతికించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని తెలిపారు. నేచర్ ఎన్జీఓ వికాస్ సఖి ప్రోగ్రాంపై కిశోరి బాలికలు కొరకు అల్లూరి జిల్లాలో అమలుచేస్తే ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలక్టరుకు వివరించారు. సమావేశంలో జాయింట్ కలక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఎంఆర్ ఎల్.రాధ, సిపిఒ ఎస్ ఎస్ ఆర్ పట్నాయక్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జగన్ మోహన రావు, జిల్లా కార్మిక శాఖాధికారిణి సుజాత, డిఎస్ డిఒ రోహిణి పాల్గొన్నారు.

మార్గదర్శినిని విజయవంతంగా అమలుచేయండి

కెరీర్ గైడెన్స్‌పై అవగాహనలో ఐటిడిఎ పిఒ అభిషేక్

శిక్షణలో మాట్లాడుతున్న పిఒ అభిషేక్

ప్రజాశక్తి -పాడేరు: విద్యాసంస్థల్లో మార్గదర్శిని కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి గిరిజన విద్యార్థుల ఉన్నత చదువులకు బాటలు వేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ సూచించారు. శుక్రవారం స్థానిక కాఫీ హౌస్‌లో ఎటిడబ్ల్యూఒలకు, ఎంఇఒలు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్‌పై నిర్వహించిన శిక్షణలో మాట్లాడారు. టెన్త్ తరువాత ఇంటర్ అనంతరం డిగ్రీ చదువులు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కెరీర్ ఎడ్యుకేషన్, కెరీర్ గైడెన్స్, కెరీర్ అసెస్మెంట్, కెరీరీ ఇన్ఫర్మేషన్‌పై విపులంగా వివరించారు. ఇంటర్మీడియట్ తరువాత ఏకోర్సు చదివితే ఏవిధమైన ఉద్యోగ అవకాశాలలు లభిస్తాయో విద్యార్థులకు వివరించాలని సూచించారు. గిరిజన విద్యార్థులు ఎలా చదవాలి ఏం చదవాలి అనేది పాఠశాలల్లో విద్యార్థులకు వివరించాలన్నారు. విద్యార్థుల సామాజిక ఆలోచనా విధానంలో మార్పు రావాలని అన్నారు. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలని సూచించారు. ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉన్నత చదువులు చదవాలనిఅన్నారు. పది, ఇంటర్మీడియట్ తో ఆగిపోకుండా ప్రతీ గిరిజన విద్యార్థి డిగ్రీ వరకు చదుకుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. . బైపిసి వైద్య విద్య, యం.పి.సి- ఇంజనీరింగ్, బి ఇడి, జర్నలిజం, పాలిటెక్నికల్ కోర్సులు, పారామెడికల్ కోర్సులు, డిగ్రీ అనంతరం ఎం. ఎ, ఎం ఎస్సీ, ????, ఎంబి ఏ, కోర్సులపై విద్యార్థుల గురించి తెలియజేయాలని స్పష్టం చేసారు. అదేవిధంగా డిగ్రీ అనంతరం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పరీక్షలు, ఎపిపి ఎస్సీ నిర్వహించే పరీక్షలపై తెలియ జేసారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు బోధించాలని సూచించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిడి ఎల్.రజని, డిఇఒ బ్రహ్మాజీరావు, 11 మండలాల ఎటిడబ్ల్యూఒలు, ఎంఇఒలు, మాస్టర్ ట్రైనర్లు, 117 ఆశ్రమ పాఠశాలు, ప్రధానోపాధ్యాయులు, 17 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, 11 కెజిబివి పాఠశాలల ఉపాధ్యాయులు, గిరిజన సంక్షేం జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

కాఫీ కొనుగోలుకు అధిక ప్రాధాన్యత

జిసిసి ప్రక్షాళనకు చర్యలు: చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్

పాడేరులో గొడౌన్ల ఆకస్మిక తనిఖీ:ఉద్యోగుల పనితీరుపై ఆరా

ప్రజాశక్తి-పాడేరు: ఏజెన్సీలో గిరిజన రైతులకు గిట్టుబాటు ధర కల్పించి జిసిసి ద్వారా కాఫీ కొనుగోలుకు అధిక ప్రాధాన్యతనివ్వాలని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ సూచించారు. శుక్రవారం పాడేరులో ఉన్న జిసిసి గొడౌన్, ఎంఎల్ఎస్, డిఆర్ఎస్ గోదాములు, కాఫీ గోడౌన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిసిసి సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను, పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జిసిసి ప్రక్షాళనకు అవసరమైన చర్యలు చేపట్టి, గిరిజనులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.కాఫీ కొనుగోలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తామన్నారు. అరుకు కాఫీకి ప్రపంచప్రఖ్యాతమైన పేరు ఉందని, దాన్ని నిలబెట్టడంతోపాటు, కాఫీ కొనుగోళ్లలో జిసిసి డిఎం, మేనేజర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. నిర్లక్ష్యం చేసినా, విధులకు డుమ్మా కొట్టినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఏడాది 1500 టన్నుల నుంచి రెండువేల మెట్రిక్ టన్నుల కాఫీ కొనుగోలు దిశగా ప్రతిఒక్కరూ పని చెయ్యాలని ఆదేశించారు. చైర్మన్ వెంట జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, జిసిసి మేనేజర్ వెంకటేష్, టిడిపి నాయకులు కూడా రామానాయుడు, టిడిపి సర్పంచ్ పాండు రంగస్వామి, ద్రౌపది, కళ, లైకోన్, మురళి, జగదీష్, రాజేంద్ర, జిసిసి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

ప్రజాశక్తి -జి.మాడుగుల : ప్రభుత్వపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులకు లబ్ది చేకూర్చే చర్యలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడిఒ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకొని ప్రజలకు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకువెళ్లి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమస్యలుంటే తన దృష్టికి తేవాలని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పార్టీ సభ్యత్వనమోదుపై సమీక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, జిల్లా సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, ఎంపీటీసీ అప్పలరాజు, మాజీ సర్పంచ్ కొండబాబు, మాజీ ఎంపీటీసీ కృష్ణమూర్తి నాయుడు, సమిరెడ్డి నాగబ్బాయి, వంజరి చిరంజీవి నాయుడు, రీమల కొండబాబు, లకే రామకృష్ణ, పి. కొండబాబు, పెంటయ్య, పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి -అనంతగిరి : పరి పరిశుభ్రత తోనే ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయని ఎంపిడిఒ కుమార్ అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలో ఫ్రైడే డ్రైడే నిర్వహించారు స్థానిక సర్పంచ్ సోమేల రూతు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం పరిసరాల్లోని చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలనుఏరేశారు. పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో సెక్రెటరీ సిహెచ్ దేవా సిబ్బంది పాల్గొన్నారు

పెయింటర్లకు గుర్తింపు కార్డులు

ప్రజాశక్తి- అరకులోయ రూరల్: భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని చోడవరం సహాయ కార్మికశాఖ అధికారి పి సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం అరకులోయ ఆదివాసి గిరిజన సంఘం కార్యాలయంలో తేజావళి పెయింటర్స్ అసోసియేషన్, సిఐటియు ఆధ్వర్యంలో 200 మందికి భవన నిర్మాణ కార్మికులైన పెయింటర్స్‌కు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. తేజావళి పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సహాయ కార్మిక అధికారి పి సూర్యనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. భవన నిర్మాణ కార్మికునిగా ప్రస్తుతమిచ్చిన గుర్తింపుకార్డుతో పాటు ఈ శ్రమ కార్డును కూడా ప్రతిఒక్కరూ చేయించుకోవాలని సూచించారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డును తక్షణం ప్రభుత్వం పునరుద్ధరణ చేసి కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యంగా ఉండి సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి గోపి, యూనియన్ నాయకులు వీర్రాజు, దాసు, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ పాడేరు అధ్యక్షులు రామారావు, గోవిందు పాల్గొన్నారు.

కృష్ణతేజతో ఎంపిపి శ్రీదేవి, తదితరులు

ఏజెన్సీ ప్రాంత సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-రంపచోడవరం

రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించాలని విజయవాడలోని పంచాయితీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ కృష్ణతేజకు ఆయన కార్యాలయంలో రంపచోడవరం ఎంపీపీ బందం శ్రీదేవి, ఇతర నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న మండల పరిషత్ కార్యాలయాలకి నూతన భవన నిర్మాణం చేయాలని, మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి గ్రావెల్ రోడ్లు వేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, మండల పరిషత్ అధ్యక్షులకు ఎంపీడీఓతో జాయింట్ చెక్ పవర్ ఇవ్వాలని కోరారు. మండల స్థాయిలో సివిల్ సప్లై, విజిలెన్స్ కమిటీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, ఎలక్ట్రికల్ విజిలెన్స్ కమిటీల సమావేశాలు తరచూ జరిపేలా అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అధికారిక కార్యక్రమంలో ప్రోటోకాల్ తప్పక పాటించాలని, పెండింగ్‌లో ఉన్న ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యుల గౌరవ వేతనాలు త్వరితగతిన విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులను, గత ప్రభుత్వంలో ఎంపిక చేసిన ఆదర్శ గ్రామాలకు నిధులను విడుదల చేయాలని కోరారు. దీనికి పిఆర్ఆర్‌డి కమిషనర్ కృష్ణతేజ సానుకూలంగా స్పందించినట్లు ఎంపిపి తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా ఉండాలి

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : విద్యార్థులకు వండి పెట్టే మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా ఉండాలని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గోపాలకృష్ణ ఎండీఎం వర్కర్లను ఆదేశించారు. శుక్రవారం ఆయన పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షించి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు సరిపడా ఆహార పదార్థాలు వండి పెట్టాలని పాత్రలు, చేతులు పరిశుభ్రంగా ఉంచాలని. నిర్వహణపరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని హెచ్‌ఎం గోపాలకృష్ణ కోరారు.

జివిఎంసిలో 30 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మహా విశాఖ నగర పాలక సంస్థలో 30 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులను నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి శుక్రవారం తన కార్యాలయంలో అందించారు. చిత్తశుద్ధితో వారంతా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డివి.రమణమూర్తి పాల్గొన్నారు.

హెచ్‌ఎస్‌ఎల్ డైరెక్టర్‌గా గంటి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (షిప్ బిల్డింగ్) డైరెక్టర్‌గా గంటి వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 2018 మేలో హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్‌లో అదనపు జనరల్ మేనేజర్‌గా చేరారు. అప్పటి నుండి హెచ్‌ఎస్‌ఎల్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. షిప్ బిల్డింగ్, సబ్ మెరైన్ రెట్రోఫిట్‌మెంట్, షిప్ రిపేర్స్ బిజినెస్ యూనిట్లలో పనిచేశారు. బిజినెస్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా, 5 ఫ్లీట్ సపోర్ట్ షిప్‌ల నిర్మాణం కోసం హెచ్‌ఎస్‌ఎల్ అతిపెద్ద ఆర్డర్‌పై సంతకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఐఎన్‌ఎస్ సింధువీర్, ఆస్ట్రధర్ని, సుజాత, సట్లెజ్ ఇతర షిప్ రిపేర్ ప్రాజెక్టులకు నార్మల్ రీఫిట్స్ సకాలంలో పూర్తి చేయడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించారు. లోనావ్లాలోని ప్రతిష్ఠాత్మక నేవల్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, వెల్లింగ్టన్‌లోని డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజీ పూర్వ విద్యార్థి అయిన ఆయన తన ఉద్యోగ కాలంలో నేవీ డాక్ యార్డ్‌లతో పాటు నేవీకి చెందిన ఫ్రంట్ లైన్ యుద్ధనౌకల్లో పనిచేశారు. హెచ్‌ఎస్‌ఎల్‌లో చేరడానికి ముందు అతను భారత నావికాదళంలో 25 సంవత్సరాలకుపైగా తన కెరీర్‌లో దేశ విదేశాలలో వివిధ ముఖ్యమైన బాధ్యతలు నిర్వహించారు.

మినీ అంగన్వాడీకి అన్యాయం చేస్తున్న

సిడిపిఒపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-రాజవొమ్మంగి, విఆర్.పురం

మినీ అంగన్వాడీ వర్కర్‌కు ప్రమోషన్ ఇవ్వకుండా అన్యాయం చేస్తున్న ఐసిడిఎస్ అడ్డతీగల ప్రాజెక్టు సిడిపిఒ సుధపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాజవొమ్మంగి మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటలక్ష్మి, కుమారి, విఆర్.పురం మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్వరి, నిర్మల శుక్రవారం రెండు వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. అడ్డతీగల సెక్టర్‌లోని తిమ్మాపురం అంగన్వాడీ సెంటర్లో మెయిన్ వర్కర్ చనిపోయిన నేపథ్యంలో ఆ ఖాళీ పోస్టులో అక్కడ హెల్పర్‌కి ప్రమోషన్ అర్హత లేదని తెలిపారు. ఆ కేంద్రానికి పక్కనే ఉన్న మినీ వర్కర్‌కు ప్రమోషన్ ఇవ్వాలని జిఒ ఉన్నా పక్కనున్న డి.కిష్టవరం మినీ వర్కర్‌కి ప్రమోషన్ ఇవ్వకుండా సిడిపిఒ సుధ మొండిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ జిఒ ప్రకారం తనకు ప్రమోషన్ ఇవ్వాలని కిష్టవరం మినీ అంగన్వాడీ వర్కర్ జీవో కాపీ జతపరిచి సిడిపిఒకి దరఖాస్తు ఇవ్వడానికి వెళ్లితే నీకు ఆ పోస్ట్ రాదని హేళన చేసి ఆ వర్కర్‌ని తిప్పి పంపడం దుర్మార్గమన్నారు. ఒక గిరిజన మినీ వర్కర్ తనకున్న అవకాశం మేరకు ప్రమోషన్ కల్పించాలని అడుగుతుంటే ఆమెని ఆఫీస్ చుట్టూ తిప్పిస్తూ నేను ఇవ్వను ఏం చేసుకుంటారో చేసుకోండి అని సమాధానం ఇవ్వడం దారుణమన్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి డి.కిష్టవరం మినీ వర్కర్‌కి ఉన్న అర్హతను పరిగణనలోకి తీసుకొని తిమ్మాపురం మెయిన్ వర్కర్‌గా ప్రమోషన్ ఇవ్వాలని, గిరిజన మినీ వర్కర్‌ని ఇబ్బందులకు గురిచేస్తున్న సిడిపిఒపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే..

చలసాని శ్రీనివాస్ డిమాండ్

మాట్లాడుతున్న చలసాని శ్రీనివాస్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలను కేంద్రం నెరవేర్చాలని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదాపై రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్యలు దురదృష్టకరమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజనే కండిషనల్ విభజనని, సుప్రీంకోర్టులో తమ వాజ్యం ప్రత్యేక హోదాపై కొనసాగుతూనే ఉందని తెలిపారు. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో ఇంతవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్లు వేయకపోవడం బాధాకరమన్నారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక హోదాతో వచ్చే రాయితీలు 2027 వరకు కొనసాగుతూనే ఉన్నాయని, అందువల్ల ఆంధ్రప్రదేశ్ విభజన హామీలు ముగిసిన ఛాప్టర్ అనేవాళ్ళు రాష్ట్ర ద్రోహులని పేర్కొన్నారు. కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం వచ్చింది కాబట్టి సమయం ఇస్తున్నామని, కచ్చితంగా కొంతకాలం ఆగి ప్రత్యక్షంగా ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం మాట్లాడిన విషయాలను చలసాని ప్రస్తావించారు. అదానీతో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు సహా అన్నింటినీ ఆంధ్రప్రదేశ్ జెన్కోకు కేటాయించాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నం ఉక్కు కర్మాగారం విషయంలో క్యాప్టివ్ మైన్స్ కేటాయించకపోవడం, నైపుణ్యంగల వారిని ప్లాంట్‌లో నియామకం చేయకపోవడం వల్ల మొన్న రూ.300 కోట్లు నష్టం వచ్చేలా రెండో బ్లాస్ట్ ఫర్నేస్‌లో అగ్ని ప్రమాదం జరిగిందని అక్కడి కార్మిక సంఘాలు చెబుతున్న విషయాన్ని గుర్తుచేశారు. తక్షణమే ప్లాంట్‌ను ఆదుకునే చర్యలు చేపట్టాలన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగంలో వస్తే ఎన్నో ఉద్యోగాలు రావడమేకాక రిజర్వేషన్ కూడా అమలవుతుందన్నారు. దీన్ని ఎందుకు అటకెక్కించారని ప్రశ్నించారు. మాజీ విసి ప్రొఫెసర్ వి.బాలమోహన్ దాస్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉద్యమిస్తున్నామన్నారు. సమావేశంలో ఆంధ్ర మేధావుల ఫోరం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ గోలివి అప్పలనాయుడు, జివిఎల్‌ఎం.శాస్త్రి, సమితి సహాయ కార్యదర్శి కనిశెట్టి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి కనకమహాలక్ష్మి మార్గశిర మాసోత్సవాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : వన్ టౌన్ బురుజు పేటలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గశిర మాసోత్సవాలను డిసెంబర్ 2 నుండి 30 వరకు వైభవంగా నిర్వహించనున్నామని దేవస్థానం ఉప కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కె.శోభారాణి తెలిపారు. శుక్రవారం దేవస్థానం సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ సోమవారం ఉదయం 8.40 గంటలకు తొలి పూజా కార్యక్రమాన్ని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నిర్వహించి ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారని తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సుమారు లక్ష మందికిపైగా భక్తులు పాల్గొనే ఈ ఉత్సవాల నిర్వహణపై చర్చించేందుకు కలెక్టర్ అధ్వర్యంలోని కమిటీ ఇప్పటికే సమావేశమైందని వివరించారు. డిసెంబర్ 5, 12, 19, 26 తేదీల్లో వచ్చే ప్రతి గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. డిసెంబరు 22న చతుర్వేద సభ, అర్చక సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వాలీబాల్ పోటీల్లో గిరిజన విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : బిర్సా ముండ జయంతి ఉత్సవాలలో భాగంగా ఇటీవల ఐటీడీఏల ఆధ్వర్యాన రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో మండలంలోని బోర్నగూడెం ఆశ్రమ పాఠశాల గిరిజన విద్యార్థి సత్యనారాయణ విశేషంగా రాణించాడు. ఈనెల 23 నుండి 26 వరకు జరిగిన వాలీబాల్ పోటీల్లో ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మోడీ సత్యనారాయణ తృతీయ స్థానంలో నిలిచాడు. ఈ మేరకు సత్యనారాయణను పాఠశాల హెచ్‌ఎం ఎస్ రమేష్‌బాబు, పీడి ధర్మరాజు, ఇంచార్జ్ వార్డెన్ విశ్వనాథరెడ్డి, ఉపాధ్యాయులు బి.కృష్ణ, రాజేశ్వరరావు, వరప్రసాద్, విజయబాబు, గంగన్నదొర, పాపారావు, శివవర్ధన్, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది అభినందించారు.

భూములు రీ సర్వే చేయాలని వినతి

ప్రజాశక్తి-సీలేరు : జికె.వీధి మండలం రింతాడ పంచాయతీ, అసరాడ గ్రామంలో భూములు రీ సర్వే చేయాలని ఆ గ్రామ గిరిజన రైతులు జీకే వీధి మండల తహశీల్దారు రామకృష్ణకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో కొన్నాళ్ల క్రితం జరిగిన భూముల సర్వేలో ఒకరు భూమి వేరొకర పేరు మీద వెబ్ ల్యాండ్‌లో చూపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు భూముల హద్దులు తప్పులు తడకలుగా ఉన్నాయని, కొలతలు సరిగా లేవని, తప్పులతో పాస్ పుస్తకాలు వచ్చేయని పేర్కొన్నారు. ఇప్పటికైనా భూములు రీ సర్వే చేసి ఎవరి భూములు వారి పేరు మీద వెబ్ లాండ్‌లోనూ, పట్టాదారు పాస్ పుస్తకాల్లోనూ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసరాడ గిరిజన రైతులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయీ సంఘం ఆమోదం తెలిపిందని స్థాయీ సంఘం చైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని స్థాయీ సంఘం సమావేశ మందిరంలో స్థాయీ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ స్థాయీ సంఘం సమావేశంలో 117 అంశాలను పొందుపరిచారని, వాటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించిన పిదప 4 అంశాలను వాయిదా వేశామని, మిగిలిన 113 అంశాలు ఆమోదం పొందాయని అన్నారు. రాత్రి నిరాశ్రయ కేంద్రాలైన టిఎస్‌ఆర్ కాంప్లెక్స్, భీమ్ నగర్ అంశాలకు సంబంధించి స్థాయీ సంఘ సభ్యులు ఆయా నిరాశ్రయ కేంద్రాలను పరిశీలిస్తారని, ఆ రెండు అంశాలను వాయిదా వేశామని చెప్పారు. ఇంజినీరింగ్ విభాగం, ప్రజారోగ్య విభాగం అభివృద్ధి పనులు, రెవెన్యూ అంశాలకు సంబంధించిన గుత్తలు, ఉద్యోగుల సర్వీసులకు సంబంధించిన అంశాలపై చర్చించిన పిదప వాటికి సభ్యులు ఆమోదం తెలిపారని చెప్పారు. సమావేశంలో జివిఎంసి కార్యదర్శి బివి.రమణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఆదినారాయణ, 1, 3, 4 జోనల్ కమిషనర్లు ప్రేమ ప్రసన్న వాణి, కె.శివప్రసాద్, మల్లయ్య నాయుడు, యుసిడి పీడీ పిఎమ్.సత్యవేణి పాల్గొన్నారు.

చంద్రబాబు విద్యుత్ ఒప్పందాల వల్ల రాష్ట్రానికి నష్టం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : చంద్రబాబు అధిక ధరలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాల వల్ల 25 ఏళ్లలో దాదాపు రూ.87,500 కోట్ల భారం ప్రభుత్వంపై పడుతుందని వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. బీచ్ రోడ్డులోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి కొమ్ముకాసే కొన్ని పత్రికలు, టీవీ ఛానళ్లు పూర్తిగా ప్రజల దృష్టిని మళ్లించేందుకు తమ పార్టీ అధినేత వైయస్.జగన్‌పై అవాస్తవాలు పేలుతున్నాయన్నారు. నిత్యం బురద చల్లుతూ, అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు.